# నవతరం

RNI NO. APTEL/2014/58326

తెలుగు దినపత్రిక

సంపుటి : -13 సంచిక : 74 ఎడిషన్ ఇన్‌ఛార్జ్ : నవచైతన్య శిరిగిరి

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం రాజమండ్రి

07-01-2026 బుధవారం వెల : 1/- పేజీలు : 4


# నగరమంతటికి ఒకటే రూల్స్ వర్తించవా?

- మహిళా కళాశాలకు ఆనుకొని ఉన్న పుట్ పాత్‌లపై తొలిగింపులు
- జీటి రోడ్డుకు ఆనుకొని ఉన్న పుట్ పాత్‌పై ఆక్రమణల తొలిగింపు లేదెందుకు?
- అక్కడొకలా... ఇక్కడొకలా అధికారులు ఎందుకిలా ప్రవర్తిస్తున్నారు.?

ఉమెన్స్ కాలేజ్ రోడ్డుకు ఆనుకుని ఉన్న చిన్న బడ్డీలను తరలిస్తున్న దృశ్యం















**నవతరం ప్రతినిధి-శ్రీకాకుళం**

నగరంలోని రోడ్లు కుచించికుపోతున్నాయి ట్రాఫిక్ నరకంగా మారింది.ప్రమాదాలు ముంచుకొస్తున్నాయి .ఇవన్నీ జరుగుతుంటేటౌన్ ప్లానింగ్ శాఖ మౌనం ,ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యంరెండూ కలిసి నగరాన్ని అస్తవ్యస్తంగా మార్చేశాయన్న ఆరోపణలు ప్రజల నుంచి వెల్లువలా వస్తున్నాయి.అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ నిద్ర!టౌన్ ప్లానింగ్ అనేది నగరాన్ని క్రమబద్ధంగా తీర్చిదిద్దాల్సిన విభాగం.కానీ శ్రీకాకుళంలో అది అక్రమాలను చూసే ప్రేక్షకుడిగా మారిందన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.ప్రధాన రహదారుల వెంట మార్కెట్ ప్రాంతాల్లోజనసంచారం ఎక్కువగా ఉండే చోట్లఅనుమతుల్లేని భవనాలు, రోడ్డుపైకి చొచ్చుకొచ్చిన షాపులు, నిబంధనల తుంగలో తొక్కుతూ సాగుతున్న నిర్మాణాలు స్పష్టంగా కనిపిస్తున్నాటౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం“తమకు ఆదేశాలు లేవు” “ఇది మా పరిధి కాదు”అంటూ చేతులు దులుపుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.ఇది నిర్లక్ష్యమా? లేక ఉద్దేశపూర్వక మౌనమా?అనే ప్రశ్నకు సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత అధికారులదే. ట్రాఫిక్ పోలీసుల చేతులెత్తేసిన పాలన? అక్రమ నిర్మాణాలతో ట్రాఫిక్ సమస్యలు వస్తాయన్నది పిల్లలకూ తెలిసిన నిజం.కానీ శ్రీకాకుళంలో ట్రాఫిక్ పోలీసులు మాత్రం సమస్యను నియంత్రించాల్సిన బాధ్యతను వదిలేసినట్టే కనిపిస్తున్నారు.

## జీటీ రోడ్డుపైనే..

రోడ్డుపైనే ఫుడ్ ట్రక్కులు భారీ బండ్లు ట్రాఫిక్‌ను పూర్తిగా ఆపేసే వ్యాపారాలుఅన్నీ బహిరంగంగానే సాగుతున్నాయి. కానీ చర్యలు మాత్రం శూన్యం.నిబంధనలు అక్కడికి వర్తించవా?లేదాఅవి అమలు చేసే ధైర్యం అధికారులకు లేదా? అనే ప్రశ్నలు ప్రజల్లో మంటలా ఎగసిపడుతున్నాయి. జీటీ రోడ్‌లో ‘ముడుపుల’ మాటలు అధికారుల మౌనమే అనుమానాలకు మూలం.జీటీ రోడ్డులో కొనసాగుతున్న రోడ్డుపై వ్యాపారాల విషయంలో కొంతమంది వ్యాపారులు ట్రాఫిక్ పోలీసులకు ముడుతలు చెల్లించారన్నాఆరోపణలు అయితే వినిపిస్తున్నాయి. ఇవి నిజమా? కాదా? అనే విషయంపై స్పష్టత ఇవ్వాల్సింది అధికారులే.కానీవిచారణ లేదు, ఖండన లేదు,స్పష్టత లేదు,ఈ మౌనమే ప్రజల్లో అనుమానాలను మరింత బలపరుస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.,ఉమెన్స్ కాలేజీ రోడ్కు ఆనుకుని ఉన్న పుట్ పాత్ పై ఉన్న పేదలపైనే చట్టం పనిచేస్తుందా? జీటీ రోడ్డులో సడలింపు ఉండా అనుమానం గమనించినవారిలో కల్గుతొంది. ఉమెన్స్ కాలేజీ రోడ్డులో మాత్రం ఉక్కుపాదం! పూట గడవక చిన్న చిన్న వ్యాపారాలు పెట్టుకున్న చిరు వ్యాపారులపైలి తొలగింపులు,లి బెదిరింపులు,లి దౌర్జన్య చర్యలుఅమలవుతున్నాయని బాధితులు వాపోతున్నారు. అక్రమం పెద్దదైతే మౌనంపేదరికం చిన్నదైతే శిక్షఇదేనా నగర పాలన? ఇదేనా చట్ట అమలు? ట్రాఫిక్ తో టౌన్ ప్లానింగ్ పూర్తి వైఫల్యం చెందిందన్న విమర్శలు అయితే ఎక్కువగా వినిపిస్తున్నాయి.ప్రజలు ఇప్పుడు స్పష్టంగా చెబుతున్న మాట ఒక్కటేలి అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ విఫలం,లి ట్రాఫిక్ నియంత్రణలో ట్రాఫిక్ పోలీసులు విఫలం,లి బాధ్యతలు ఒకరిపై ఒకరు నెట్టేసుకుంటున్నారు.దీంతో నగర పాలన మొత్తం అధికార వైఫల్యానికి నిలువెత్తు ఉదాహరణగా మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సమాధానం చెప్పాలి!ఈ మొత్తం వ్యవహారంపై జిల్లా కలెక్టర్,మునిసిపల్ కమిషనర్,టౌన్ ప్లానింగ్ అధికారులు,ట్రాఫిక్ పోలీస్ ఉన్నతాధికారులు మౌనం వీడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అక్రమ నిర్మాణాల పూర్తి జాబితా ఎక్కడ?లి జీటీ రోడ్డుపై చర్యలు ఎందుకు లేవు? లి ‘ముడుపుల’ ఆరోపణలపై విచారణ ఉంటుందా? లి పేదలపైనే ఎందుకు చట్టం కఠినంగా అమలవుతోంది?ఈ ప్రశ్నలకు సమాధానాలు రాకపోతే శ్రీకాకుళం నగర పాలన అంటేనే అక్రమాలకు అండగా, పేదలకు శత్రువుగా మారిన వ్యవస్థఅనే ముద్ర ప్రజలే వేయాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

# సిక్కోలు ‘రథసప్తమి’.. వైభవంగా నిర్వహిద్దాం

- 9న ఉదయం 8 గంటలకు ‘కర్టెన్ రైజర్ణతో శ్రీకారం
- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్
- ఉత్సవాల నిర్వహణకు 15 కమిటీల ఏర్పాటు.. అధికారులకు బాధ్యతలు

**నవతరం -శ్రీకాకుళం**

జనవరి 19 నుంచి 25 వరకు అరసవల్లి సూర్యనారాయణ స్వామి దేవస్థానంలో జరిగే రథసప్తమి వేడుకలను రాష్ట్ర పండుగగా ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 9వ తేదీ ఉదయం 8 గంటలకు ‘కర్టెన్ రైజర్ణ కార్యక్రమంతో ఉత్సవాలకు అంకురార్పణ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని విద్యా సంస్థలలో విద్యార్థులు సూర్యనమస్కారాలు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ఉత్సవాల బ్రాండింగ్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆలయ ప్రాశస్త్యం తెలిసేలా పెద్ద సైజు ఫ్లెక్సీలు, విదేశీ పుష్పాలతో అలంకరణలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా రూ.100 క్యూ లైన్లు, ఉచిత దర్శనం లైన్లలో వచ్చే సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని స్పష్టం చేశారు. సీనియర్ సిటిజన్లకు పార్కింగ్ నుంచి ఆలయం వరకు రవాణా సౌకర్యం కల్పించాలని, ఇందుకోసం పోలీసు శాఖ సమన్వయంతో పార్కింగ్ స్థలాలను సిద్ధం చేయాలని సూచించారు. గతంలో విధి నిర్వహణలో ఉన్న సిబ్బందికి భోజన సదుపాయం అందలేదన్న ఫిర్యాదులు మళ్లీ రాకూడదని, ఫుడ్ కమిటీ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. సిక్కోలు రథసప్తమి జ్ఞాపికలు, పొందూరు ఖాదీ శాలువాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.




## నిర్వహణకు 15 ప్రత్యేక కమిటీలు:

ఉత్సవాల విజయవంతం కోసం కలెక్టర్ 15 ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జాయింట్ కలెక్టర్ నేతృత్వంలో ఫండింగ్ కమిటీ, ఆహ్వాన పత్రికల కమిటీ, పబ్లిసిటీ కమిటీ వంటి కీలక బృందాలను నియమించారు. వీటితో పాటు శోభాయాత్ర, మెగా సూర్యనమస్కార్, సాంస్కృతిక కార్యక్రమాలు, పార్కింగ్, బ్యూటిఫికేషన్ కమిటీలు క్షేత్రస్థాయిలో పనిచేస్తాయని తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్ కుమార్, డీఆర్వో ఎస్వీ లక్ష్మణమూర్తి, ఆర్డీవో సాయి ప్రత్యూష, డీఎస్పీ వివేకానంద, ఆలయ ఈఓ, మున్సిపల్ కమిషనర్, వైద్య ఆరోగ్య శాఖ సహా పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మత్స్యకారుని కుటుంబానికి రూ.10 లక్షల సాయం

- మృతుని కుటుంబానికి అండగా నిలిచిన కూటమి ప్రభుత్వం
- గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవ

**నవతరం -శ్రీకాకుళం**




శ్రీకాకుళం జిల్లా, వజ్రపుకొత్తూరు మండలం, దేవునాల్తాడ గ్రామానికి చెందిన మత్స్యకారుడు గోపాలరావు ప్రమాదవ వశాత్తు చేపల వేటకు వెళ్లి మృతి చెందడంతో ఆయన కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి గౌరవ కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవతో మృతుని కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం ప్రకటించారు. ఈ పరిహారంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.5 లక్షలు, లేబర్ డిపార్ట్మెంట్ నుంచి రూ.5 లక్షలు మంజూరు చేయనున్నట్లు మంత్రి తెలిపారు.సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారులు తప్పనిసరిగా భద్రతా చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని మత్స్యశాఖ అధికారులను మంత్రి ఆదేశించారు.కుటుంబంలోని పెద్ద దిక్కును కోల్పోయి తీవ్ర దుఃఖంలో ఉన్న కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి భరోసా ఇస్తోందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి గౌరవ నారా చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి సాయం మంజూరు చేయడం వల్ల మృతుడి కుటుంబానికి తక్షణ భరోసా లభించిందని రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

ఎడిటోరియల్

# నేను భారతీయుడిని!

నేను భారతీయుడిని ఐయామ్ యన్ ఇండియన్ అని ఎంత గొంతెత్తినా సరిపోలేదు. భారతీయుడిగా రుజువు చేసుకోవడానికి గుండెలోంచి వచ్చే మాటలు తప్ప ఇంకేం ఉన్నాయి గుర్తులు అతని వద్ద! అతను ప్రాణాలతో బతకడానికి ఆ ప్రకటన సరిపోలేదు. ఆధార్ కార్డు, పాన్‌కార్డు, నివాస స్థల ధృవీకరణ పత్రమా! ఇవ్వేవీ నిరూపణకు ఆధారాలు కాకుండా పోయాయి. ఇరువై నాలుగేండ్ల ఏంజెల్ చక్మా ప్రాణాలూ నిలువునా పోయాయి. అతడు భారతదేశపు ఈశాన్య ప్రాంతం త్రిపుర రాష్ట్రానికి చెందినవాడు. ఉన్నత చదువుల కోసం తమ్ముడితో కలిసి ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌కు వచ్చారు. అక్కడ వస్తువులు కొనుక్కోవడానికి ఒక షాపులోకి వెళ్లారు. అంతే! అక్కడ దేశభక్త పరివారమూక ఒకటి చక్మా ముఖంలోకి చూసింది. వాళ్లకు అనుమానమొచ్చింది. చక్మా కళ్లు, వాళ్లకు భారతీయుడివిలా కనపడలేదు. నేపాల్ నీది అన్నారు. చైనాయుడివీ అన్నారు. కాదు, నేను భారతీయుడిని అన్నాడు. నమ్మకం కుదరలేదు. ఈ మూక మెదళ్లలో చక్మా ఇండియన్‌గా రికార్డు కాలేదు. గొడవ పెంచారు. ఇనుపరాడ్లు, కర్రలు, కత్తులు తీశారు. తలపై కొట్టారు. రోడ్డుపై పడిపోయేదాకా దాడిచేశారు. పదహారు రోజులు ఆస్పత్రిలో ద్వేషానికి ప్రాణానికి మధ్య ఘర్షణ సాగింది. చివరకు ప్రాణాలు విడిచాడు. ద్వేషమే పై చేయిదయింది. ఇది నేటి దేశపుస్థితి. దేశీయుల దుస్థితి. ఈశాన్య ప్రాంతవాసుల ముఖాలు చూసి, భారతీయులుగా లేరని అనుమానించి, జాతి విద్వేషమూకలు కొట్టి చంపుతుంటే,ఈ దేశం ఎంతటి అనాగరికుల చేతుల్లోకి పోతున్నదో అర్థమవుతున్నది. వాళ్ల ముఖాలు భారతీయులుగా కనపడేందుకు వాళ్లేమి చేయాలో ఇపుడెవరికీ అర్థం కాని విషయం.

న్యాయాన్ని, చట్టాన్ని, పౌరసత్వాన్ని, దేశీయతను నిర్ణయించేది, తీర్పునిచ్చేది దేశంలోని సంఘ్ పరివార్ ప్రయివేటు మూకలా! ఈ దేశంవాడు ఎవడో, కానివాడు ఎవడో చెప్పడానికి వీళ్లెవరు! ఇది ఒక చిన్న గొడవకు సంబంధించిన హత్యకాదు. ఈ దేశం కొన్ని వందల సంవత్సరాలుగా కాపాడుకుంటూ వస్తున్న భిన్నత్వంలో ఏకత్వం అనే సూత్రాన్ని నిలువునా కూల్చేస్తున్న దుశ్చర్య ఇది. అనేక జాతుల, మతాల, ప్రాంతాల సమహారంగా ఉన్న భారతదేశపు విలువను, ఔన్నత్యాన్ని, అందాన్ని హత్యచేస్తున్న దుర్మార్గం. ఇంత దారుణం జరుగుతుంటే, దేశభక్తులమని తమకు తామే భుజకీర్తులు తలిగించుకునే సంఘపరివారులు, బీజేపీ నాయకులు, దేశానికి నాయకుడుగా ఉన్న ప్రధాని ఒక్కమాటా మాట్లాడరేమి! మౌనంగా ఎందుకున్నారు? ఏంజెల్ చక్మా ఎవరో తెలుసా! అతని తండ్రి సరిహద్దులలో కాపలా కాస్తూ ఈ దేశాన్ని కాపాడే ఒక సైనికుడు.

దేశ రక్షణ చేయగలిగాడు కానీ దేశంలోనే తన కుమారున్ని రక్షించుకోలేకపోయాడు. ఆ తల్లిదండ్రుల దు:ఖాన్ని ఎవరాపగలరు! ఈ దు:ఖం తల్లిదండ్రులదే కాదు, ఈశాన్యప్రాంత ప్రజలందరూ పడుతున్నారు. వాళ్లింకా ఇలా అడుగుతున్నారు. 'మేము భారతీయులమని చాటడానికి ఏ గుర్తులు చూపించాలి? ఏమి ఇవ్వాలి మీకు? సర్టిఫిట్లు కావాలా! మా నుదుటిమీద రాసుకుని తిరగాలా? ఏం చేయాలి? మా దేశంలో మేమెవరమో నిరూపించుకోవాలా! ఓ ఈశాన్య ప్రాంత ముఖ్య మంత్రులారా! నాయకులారా! ఎంతకాలం మౌనంగా ఉంటారు? అని శోకతప్త హృదయంతో ప్రశ్నిస్తున్నారు. చక్మాపై దాడి జరిగిన తర్వాత, అతని సోదరుడు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేస్తే, అసలు ఫిర్యాదు తీసుకోవడానికి, ఎఫ్ఐఆర్ బుక్ చేయడానికే వెనుకాడారు. స్థానిక విద్యార్థి సంఘాలు, కుటుంబ సభ్యులు నిరసన చేపడితే కాని కేసు బుక్ చేయలేదంటే, అక్కడి డబులింజన్ సర్కార్ ఎవరిపక్షం వహిస్తున్నదీ, ఏ మూకలకు వంత పాడుతున్నది అనే విషయం అర్థమవుతున్నది. దాడి అనంతరం పదహారు రోజుల తర్వాత తీరిగ్గా, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి థమీ చక్మా తండ్రికి ఫోన్‌చేసి చర్యలు తీసుకుంటామని నింపాదిగా మాట్లాడారు.

ఇందులోని డ్రామా ఏమంటే, ఫోన్ చేస్తున్న దృశ్యాన్ని ఎంచక్కా వీడియో తీయించి, ప్రజలకు చూపించేందుకు సోషల్ మీడియాలో పోస్టు చేయించాడు. ఇదీ వారి మొసలికన్నీరు. దాడి జరిగేటప్పుడు పోలీసులు కాస్త ముందుగా స్పందించి ఉంటే ఇంత ఘోరం జరిగేది కాదు. అంతేకాదు, పోలీసులు హత్యాప్రయత్న నేరం కింద మొదట కేసును రిజిస్టరు చేయకపోవటం, వారు ఏ పక్షమో స్పష్టపడుతున్నది. ఇది కేవలం ఈశాన్యప్రాంతవాసులు ఎదుర్కొంటున్న సమస్యనే కాదు. దేశమంతా ఎదుర్కొంటున్నది. ముఖ్యంగా గత పదకొండేండ్లుగా దేశ ప్రజల్లో విద్వేష ఆలోచనలు నింపుతున్న మతతత్వశక్తులు, ఇప్పుడీ అరాచకాలనూ ప్రోత్సహిస్తున్నారు. మణిపూర్‌లో జాతుల మధ్య చిచ్చును ఎగదోసి, మారణకాండ సృష్టించారు. మొన్న క్రిస్మస్ పండగనూ ద్వేషంతో నింపి గొడవలకు పూనుకున్నారు. ఇటీవల కేరళలో ఛత్తీస్‌గఢ్ నుండి వచ్చిన కూలీ రామ్ నారాయణ్‌ను కూడా నువ్వు బంగ్లాదేశ్ వాడివని కొట్టి చంపారు. ఇప్పుడు చక్మాను. ఎంజిల్ చక్మా తను ప్రాణాలు విడుస్తూ చెప్పిన మాటేమిటంటే, నేను చైనా కాదు. భారతీయున్ని అని. ఈ మాటలు మతతత్వ మూకలకు, జాతి విద్వేషకుల తలైక్కుతాయా! అప్రమత్తమవ్వాల్సిన తరుణమిది.

# జైపూర్ ఫుట్ సృష్టి కర్త

పుట్టుకతోనే కొందరు వికలాంగులుగా ఉంటారు. మరికొందరు ప్రమాదవ శాత్తు వికలాంగులు అవుతారు. వివిధ కారణాల వల్ల కాళ్ళు కోల్పోయిన వారికి ప్రమోద్ సేథీ తయారు చేసిన జైపూర్ ఫుట్ ఒక వరం అనిచెప్పవచ్చు. జైపూర్ ఫుట్ తయారుచేయక ముందు కృత్రిమ కాలు అమర్చుకోవాలంటే ఖర్చు విపరీతంగా ఉండేది. కాబట్టి సేథీ రబ్బరు, చెక్క, అల్యూమినియంతో దీని తయారుచేసి తక్కువ ధరలో సామాన్యులకు కూడా అందుబాటులోకి తెచ్చాడు. అయినప్పటికీ 1975 వరకు కూడా ఈ కృత్రిమ పాదాన్ని అమర్చుకున్నవారు కొద్దిమందే. అఫ్ఘనిస్తాన్ యుద్ధం తరువాత జైపూర్ ఫుట్ ప్రపంచ ప్రఖ్యాతిగాంచింది. ఈ యుద్ధంలో సోవియట్ యూనియన్ (ప్రస్తుత రష్యా) అమర్చిన మందు పాతరల వల్ల కాళ్ళు కోల్పోయిన అనేక మందికి అంతర్జాతీయ రెడ్ క్రాస్ సంస్థ జైపూర్ ఫుట్‌లను అమర్చింది. ఆ తరువాత కార్గిల్ యుద్ధంలో కాళు ళ్ళ కోల్పోయిన అనేక సైనికులు కూడా జైపూర్ ఫుట్ లనే అమర్చుకున్నారు. ప్రముఖ నటి సుధా చంద్రన్ కూడా జైపూర్ ఫుట్‌నే అమర్చుకొని మయూరి చిత్రంలో నటించి పలువురి ప్రశంసలు అందుకొంది.


యం.రాం ప్రదీప్

1927నవంబర్ 28నలోని వారణాసిలో సేథీ జన్మించారు. కాళ్ళు కోల్పోయిన అనేకమందికి నడకనేర్పిన ఘనత పొందిన సేథీకి గిన్నిస్ బుక్ రికార్డులో కూడా నమోదు చేసి ప్రశంసా పత్రం అందజేశారు. 1981లో సామాజిక సేవా రంగంలో ఆసియాలోనే అత్యుత్తమమైన మెగ్సేసే అవార్డు కూడా లభించింది. భారత ప్రభుత్వం కూడా అతని సేవలను గుర్తించి పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. పుట్టుకతోనే కాలు లేకుండా జన్మించిన వికలాంగులకు, యుద్ధంలో కాళ్ళు కోల్పోయిన సైనికులకు, దాడుల్లో గాయపడిన అమాయకులకు ఇలా ఎందరో జీవితాలలో వెలుగు నింపిన పి. సేథీ 2008 జనవరి 7న జైపూర్లో మరణించారు.

సేథీ సృష్టించిన పాదం మొదటి సాంకేతికప్రదర్శనచేసినప్పుడు దానిని సేథి పాదం అని పిలవమని ఎంతో మంది అతనికి సలహాలు ఇచ్చారు, అయితే దానికి నిరాకరించి. తన పేరుకు బదులుగా ఆయన పని ప్రదేశం అయిన నగరం పేరు మీదఁ జైపూర్ పాదంఁ అని పేరు పెట్టాడు. సేథీ తన ఆవిష్కరణకు హక్కులు (పేటెంట్) పొందలేదు, ఈ పాదం తయారుచేయడం చాలా సులభమని, దీనిని స్థానిక కళాకారుడితో ఏ గ్రామంలోనైనా తయారు చేయవచ్చని, ప్రతి ఒక్కరు ఉత్పత్తి చేయనివ్వండి అతని అభిప్రాయం. భారతదేశంలో వికలాంగుల సంఖ్యకు అసాధారణ పరిష్కారాలు అవసరం. ఈ వినూత్న విధానం కారణంగా జైపూర్ పాదం అభివృద్ధి చెంది, ఇతర దేశాలలో పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, వియత్నాం, కంబోడియా, ఆఫ్ఘనిస్తాన్, ఆఫ్రికాలోని అనేక దేశాలలో మిలియన్ల మంది వికలాంగులకుఅమర్చబడింది. జైపూర్ అవయవ నమూనా లండన్ లోని ఇంపీరియల్ వార్ మ్యూజియంలో ల్యాండ్ మైన్ విభాగంలో ప్రదర్శనకు ఉంచారు. సేథీ వర్ధంతి సందర్భంగా మనమంతా ఆయనను స్మరించుకోవాలి.

(జనవరి 7 సేథీ వర్ధంతి సందర్భంగా)

# ఎర్ర సింధూరం యాడబాయ తల్లి నాటకంలో పాపారాయుడు పాత్రలో ప్రేక్షకుల్ని అలరించిన పోలయ్య కవి కూకట్లపల్లి...





హైదరాబాద్ : చిక్కడపల్లి

శ్రీ త్యాగరాజ గాన సభలో ఇటీవల మహర్షి వాల్మీకి సంస్థ ఆధ్వర్యంలో గౌరవాధ్యక్షులు డా.వి డి రాజగోపాల్ పుట్టిన రోజు సందర్భంగా వారు వ్రాసిన ఎర్ర సింధూరం యాడబాయ తల్లిఁ నాటకాన్ని అద్భుతంగా ప్రదర్శించారు...

దీనికి శేఖర్ బాబు దర్శకత్వం వహించారు

ఇందులో ఒక ప్రధానమైన పాపారాయుడు పాత్రలో ప్రముఖ కవి పోలయ్య కూకట్లపల్లి అందమైన గెటప్ తో చక్కని హావభావాలతో...ఆకట్టుకునే డైలాగ్ లతో అద్భుతంగా నటించి ప్రేక్షకులను అలరించారు...

మరో ప్రముఖమైన భూపతిరాయుడి పాత్రలో సాధనాల వేంకట స్వామి నాయుడు...చెన్నమ్మ పాత్రలో సురభి ప్రియాంక జీవించారు

ఇంకా ఇతరత్రా పాత్రల్లో శ్రీరాం చంద్రశేఖర్ కుమార్ అరవా డా. శాంతిశ్రీ డా. రాధా కుసుమ మోచర్ల రామలక్ష్మి అందరూ తమ నటనా చాతుర్యాన్ని ప్రదర్శించారు...

శరత్ చంద్ర సందర్భోచితమైన సంగీతం అందించారు... ప్రతి ఒక్కరూ నాటకం విజయవంతం కావడానికి ప్రాణం పెట్టారు సభకు అతిరథ మహారథులు హాజరై నాటకాన్ని ఆద్యంతం ఆసక్తికరంగా వీక్షించి ఆనందించారు...

చక్కని సినిమా గీతాలకు చలాకి స్టెప్పులతో రాధా గోపి, పాతపాటలకు సుకుమారమైన అభినయంతో మద్దిలేటి చెన్నమ్మ కనువిందు చేశారు ప్రేక్షకుల ప్రశంసలు పొందారు చెన్నమ్మ అభినందన సభలో సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ప్రదర్శించిన దుర్యోధన శ్రీకృష్ణ పాత్రధారులు చక్కని గెటప్ లతో కనువిందు చేశారు వారి పద్యాలతో హావభావాలతో హాలు దద్దరిల్లింది...

డా. వి.డి రాజగోపాల్ అతిథులందరినీ స్పెషల్ గిఫ్ట్ బ్యాగ్ లతో సత్కరించారు...

అలాగే ఆరంభంలో అరవా రవీంద్రబాబు నిర్వహణలో జరిగిన కవిసమ్మేళనంలో కవితాగానం చేసిన కవులను నటులను శాలువాలతో అందమైన మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాపారాయుడు పాత్రకు న్యాయం చేసిన పోలయ్య కూకట్లపల్లిని డా. విడి రాజగోపాల్ కళారత్న డా. బిక్కి కృష్ణ సినీ డైరెక్టర్ రేలంగి నరసింహారావు ఘనంగా సన్మానించారు...

పోలయ్య కవి మాట్లాడుతూ గురుదేవులు కళారత్న డా. బిక్కి కృష్ణ తనలోని కవిని గుర్తిస్తే డా. విడి రాజగోపాల్ తనలోని నటున్ని గుర్తించారని ఇంతగా ప్రోత్సహించిన వారిద్దరికి నా కృతజ్ఞతలు అంటూ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఇంకా ఈ సభకు విశిష్ట అతిథులుగా ఎం నరసింహప్ప..కళారత్న డా.బిక్కీకృష్ణ డా.జల్ది విద్యాధర్ డా.నాళేశ్వరం శంకరం రవిశంకర్..రేలంగి నరసింహారావు...రాము విజయలక్ష్మి పండిట్...ఏఎల్ కృష్ణారెడ్డి...ప్రయోక్త ఆశాలత... రామ చంద్రమౌళి డా.కోగంటి ఉషా రాణి తదితరులు హాజరయ్యారు

నాలుగు పుస్తకాల ఆవిష్కరణ జరిగింది

ఆహుతులందరు రాజగోపాల్ గారికి పుట్టినరోజు మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఆశిస్సులు అందించారు చక్కని విందుభోజనంతో సభ దిగ్విజయంగా ముగిసింది.. అందరికీ మరిచిపోలేని ఒక మధుర జ్ఞాపకంగా.

# రైతులకు నూతన పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ



**నవతరం -పాలకొండ :** పాలకొండ నియోజకవర్గం , పాలకొండ రూరల్ ఎం.సింగుపురం గ్రామంలో టీడీపీ ఇన్‌ఛార్జ్ పడాల భూదేవి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో పట్టాదారు పాస్‌పుస్తకాలను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సీఎం చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో భాగంగా మొదటి సంతకంతో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దుచేశారన్నారు. గత ప్రభుత్వం చాలా దారుణంగా పట్టాదార్ పాస్ పుస్తకాలపై జగన్ రెడ్డి ఫొటోలు ముద్రించి రైతుల ఆత్మగౌరవంపై దెబ్బకొట్టారని ఆరోపించారు. పాత పాస్ బుక్‌లను రద్దుచేసి, వాటి స్థానంలో ప్రభుత్వ రాజముద్రతోనున్న పాస్ పుస్తకాలను కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు.

# నిబంధనలు పాటించని రేషన్ డీలర్లపై చర్యలు

## రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు కాంతారావు



**నవతరం -శ్రీకాకుళం**

ప్రభుత్వం పేద ప్రజల కోసం వేలాది కోట్లు వెచ్చించి అమలు చేస్తున్న ప్రజా పంపిణీ వ్యవస్థలో అలసత్వాన్ని సహించేది లేదని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు కాంతారావు స్పష్టం చేశారు. మంగళవారం శ్రీకాకుళం నగరంలోని పలు రేషన్ డిపోలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ముందుగా బలగా హాస్పిటల్ రోడ్డులోని డిపోను పరిశీలించిన కాంతారావు, అక్కడ స్టాక్ ఉన్నప్పటికీ అదనపు వస్తువులైన గోధుమపిండి, బెల్లం విక్రయించడంలో విఫలమవ్వడంపై అసహనం వ్యక్తం చేశారు. దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా సరఫరా అధికారిని ఆదేశించారు. అనంతరం డీసీఎంఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న డిపోలను సందర్శించి, నోటీసు బోర్డులో వివరాలు ప్రదర్శించకపోవడం చట్టపరంగా తప్పని హెచ్చరించారు. న్యూ కాలనీలోని డిపో మూసివేయడం వల్ల లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారని, అంగన్‌వాడీలకు బియ్యం పంపిణీ చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సదరు డీలర్‌పై చర్యలకు ఆదేశించారు.

శ్రీకాకుళం అర్బన్ పరిధిలోని గాజులవీధి అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆయన, అక్కడ స్టాక్ రిజిస్టర్‌లను నిశితంగా పరిశీలించారు. హాజరు పట్టికలో గైర్హాజరైన వారిని రెడ్ మార్క్‌తో గుర్తించాలని, రికార్డుల్లో కొట్టివేతలు, దిద్దుబాట్లు ఉంటే సంబంధిత సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. చిన్నారులకు అందించే ఆహార నాణ్యతను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

అనంతరం పి ఎస్ ఎన్ ఎం పాఠశాల సందర్శనలో భాగంగా అక్షయపాత్ర మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి ముచ్చటించారు. ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి. ఎంతోమంది ప్రముఖులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ఈ స్థాయికి వచ్చారని విద్యార్థులను ఉత్సాహపరిచారు. పాఠశాల ఆవరణలో పరిశుభ్రత పాటించాలని, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు. ఈ పర్యటనలో రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు కాంతారావుతో పాటు జిల్లా సరఫరా అధికారి ఐసిడిఎస్ సిబ్బంది, రెవెన్యూ అధికారులు, ఇతర శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నిజాంబాద్ జిల్లాలో...
# నీలకంఠేశ్వర ఆలయం



నీలకంఠేశ్వర ఆలయం, నిజామాబాద్ నగరంలోని కంఠేశ్వర్ ప్రాంతంలో శివలింగం స్వయంభూగా వెలిసిన శివాలయం. 1వ శతాబ్దంలో ఈ ఆలయాన్ని జైనుల కోసం శాతవాహన రాజు శాతకర్ణి - 2 నిర్మించినట్లు తెలుస్తుంది. ఈ నిర్మాణం ఉత్తర భారతీయ నిర్మాణ శైలిలో ఉంటుంది.
అతిపురాతనమైన ఈ ఆలయం త్రిమూర్తులు వెలసిన అరుదైన పుణ్యక్షేత్రం.

ఇది దేవాలయంగానే కాకుండా నాడు నిజాం వ్యతిరేక పోరాటంలో రజాకార్లపై తిరుగుబాటుచేసిన స్థానిక ఉద్యమకారులకు రహస్య స్థావరంగా నిలిచింది. ఆలయ ప్రాంగణంలో జరిగిన ఆంధ్రమహాసభ తెలంగాణ విమోచన పోరాటానికి నాందిపలికింది.

## స్థలపురాణం

నిజామాబాద్ నుండి ఆర్మూర్ వెళ్ళే ప్రధాన రహదారిలోని కంఠేశ్వర్ ప్రాంతంలో నీలకంఠేశ్వర ఆలయం నెలకొనిఉంది. సుమారు మూడు ఎకరాల సువిశాల స్థలంలో కొలువుదీరిన ఈ ఆలయం, వంద అడుగుల ముఖద్వారంతో ఇట్టే అందరిని ఆకట్టుకుంటుంది. ఇక్కడ స్వయంభూగా వెలిసిన శివలింగం నిత్యం విశేషపూజలందుకుంటుంది.
ప్రధానాలయంలో శివుడికి ఎదురుగా ఉన్న నందీశ్వరుడు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాడు. సృష్టి, స్థితి, లయకర్తలైన బ్రహ్మ, విష్ణు మహేశ్వరుల స్వరూపాలు ఇక్కడ దర్శనమిస్తాయి. ఉత్తర దిక్కున కోనేరు, రథశాలలతో పాటు ఆలయ ప్రాంగణంలో వినాయకుడు, సుబ్రమణ్యస్వామి, పార్వతీదేవి ఉపాలయాలున్నాయి. దక్షణాభిముఖంగా దాసాంజనేయస్వామి, సంతాన నాగేంద్రుడు, శివధ్యానమందిరం, పంచవటి కల్పవృక్షం మొదలైనవి ఉన్నాయి.
శాతవాహన రాజు రెండవ పులకేశి జైనమతం స్వీకరించి, తన రాజ్యంలో పలుచోట్ల జైన మందిరాలను నిర్మించాడు. ఈ క్రమంలోనే సుమారు 2000 సంవత్సరాల క్రితం నాడు ఇంద్రపురిగా పిలువబడ్డ ఈ ప్రాంతంలో ఈ ఆలయం నిర్మించాడు. అయితే కొంతకాలం జైన మందిరంగా ఉన్నా అనంతరం కాకతీయుల కాలంలో ఈ ఆలయాన్ని శివాలయంగా మార్చారు. వారు ప్రత్యేకంగా గర్భ గుడిని కట్టారు. క్రమంగా తమ శిల్పకళారీతులతో ఈ ఆలయాన్ని అభివృద్ధిపరిచారు.
ఆలయంలో స్వయంభూ శివలింగంతో పాటు విష్ణువు నాభి నుంచి ఉద్భవించిన బ్రహ్మ ఉండడంతో నీలకంఠేశ్వర ఆలయంగా నేటికీ విరాజిల్లుతోంది. కాలక్రమంలో ఇంద్రపురి ఇందూరుగా మారింది, నిజాం పాలనలో ఇది కాస్తా నిజామాబాద్ గా నామకరణం పొందింది. ఇక ఈ ఆలయం కారణంగా ఈ ప్రాంతానికి కంఠేశ్వర్ అని పేరు వచ్చింది.

1400 వందల ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ నీలకంఠేశ్వర ఆలయం ఆలయంలో శివకేశవులు ఒకే చోటు ఉండడం విశేషం స్వయంభూగా వెలసిన శివలింగం,విష్ణుమూర్తి విష్ణుమూర్తి నాభి నుంచి వచ్చిన పద్మములో బ్రహ్మ ఉన్నారు ప్రతి సోమవారం శివనామ స్మరణతో మారుమోగుతుందాలయం. నిజాంబాద్ నగరం నడిబొడ్డున శైవ క్షత్రంగా ఖ్యాతిగాంచిన శ్రీ నీలకంటేశ్వర ఆలయం, నిజాంబాద్ నగర ప్రజలు చేసుకున్నటువంటి పుణ్యఫలం.ఈ దేవాలయం
ఆలయాన్ని రాజుల కాలం నాడు నిర్మించారని చరిత్ర చెబుతోంది శాతవాహనులు ఈ ఆలయాన్ని నిర్మించారని,కాకతీయుల కాలంలో శివాలయంగా మారిందనే చరిత్ర చెబుతోంది. ఈ ఆలయం గురించి మరో కథనంలో ఈ దేవాలయాన్ని నిర్మించిందితల్లి ,కొడుకులు అని, కొడుకు దేవాలయాన్ని నిర్మిస్తూ ఉంటే రోజు మధ్యాహ్నం భోజనం తీసుకువచ్చి ఇచ్చి వెళ్తుంటే దాన్ని అయితే ఒక రోజు అమ్మ కొడుకు అమ్మ నేను ఈరోజు శిలా స్థాపన చేస్తున్నాను కనుక వెనక్కి తిరిగి చూడకుండా వెళ్ళమని చెబుతాడు.అయితే తల్లి నా కొడుకు ఎందుకు వెళ్లమన్నాడు అని కొంతదూరం వెళ్లిన తరువాత తిరిగి చూస్తుంది. తిరిగి చూడగానే ఆమె సమాధిగా మారిపోయింది. కొడుకు పైనుంచి కిందపడి అదృశ్యమయ్యాడని చెబుతారు.

ఈ ఆలయంలో ప్రతియేట రథసప్తమిని ఘనంగా జరుపుతారు. ఆ రోజు విశేష పూజలతో పాటు రథయాత్ర నిర్వహించడం సప్రదాయంగా వస్తోంది. సూర్యకిరణాలు శివలింగంపై ప్రసరిస్తాయి కూడా. ఇక శివరాత్రిరోజున రుద్రాభిషేకాలు, బిల్వార్చనలు, లింగోద్భవం, నిశి పూజలు నిర్వహించడం ఆనవాయితీ.
ప్రతీ సోమవారం చుట్టుపక్కల నుంచి వచ్చే భక్తులతో నీలకంఠేశ్వర ఆలయం కిటకిటలాడుతుంది. అలాగే కార్తీకమాసంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలనుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలనుంచి నుంచి అధిక సంఖ్యలో భక్తులు క్షత్ర దర్శనం చేసుకుంటాడు.



" కావ్యసుధ "
'వాఙ్మయ భూషణ'
" సాహితీ శిరోమణి "
" కవన సాగర "
'ఆధ్యాత్మిక సాహిత్య సామ్రాట్'
" ఆధ్యాత్మిక సాహితీ వ్యాస భూషణ్ "
9247313488 :
హయత్ నగర్ :
హైదరాబాదు

# పేద వృద్ధురాలికి
# అభయం సేవా సంఘం సాయం

### ఎల్లలు దాటుతున్న అభయం సేవా సంఘం సేవలు



**నవతరం-టెక్కలి**

టెక్కలిలో ఆకలితో అలమటించే నిరుపేదలకు అభయం యువజన సేవా సంఘం వాళ్లు సాయం చేస్తున్నారని సోషల్ మీడియ ద్వారా తెలుసుకున్న ఒడిస్సా రాష్ట్రం, పర్లాఖిమిడి కి చెందిన పత్తంగి ఇంద్రాణి అనే ఆసరాలేని వృద్ధురాలు తినడానికి తిండి లేక ఇబ్బంది పడుతునాన్నని, ఆరోగ్యం బాగోక మందులు కొనుక్కోడానికి కూడా డబ్బులు లేవని అభయం సేవా సంఘం అధ్యక్షుడు దేవాది శ్రీనివాస రావు కాల్ చేసి తెలియజేశారు.. వెంటనే స్పందించిన అభయం సేవా సంఘం వాళ్ళు మంగళవారం పర్లాకిమిడి వెళ్లి ఆ నిరుపేద వృద్ధురాలికి నెల రోజులకు సరిపడేలా 25 కేజీల రైస్, 20 రకాల నిత్యవసర వస్తువులు, కాయగూరలతో పాటు మందులు ఖర్చు నిమిత్తం కొంత ఆర్థిక సహాయాన్ని సంఘ సభ్యులు జగదీశ్ పొరిడా, మున్నా చేతుల మీదుగా అందజేశారు..



# అషికా ఆనందం అంతా ఇంతా కాదు

తెలుగులో మొట్టమొదటిసారి ఓ మాస్ సాంగ్ చేసింది అషికా రంగనాథ్. అది కాస్తా పెద్ద హిట్టయింది. దీంతో ఆమె చాలా హ్యాపీగా ఉంది. మరీ ముఖ్యంగా ఆరోగ్యం బాగాలేకపోయినా, ఎంతో కష్టపడి ఆ పాట చేశానని, అలాంటి పాట హిట్టవ్వడం మరింత ఆనందంగా ఉందని చెప్పుకొచ్చింది. రవితేజ సరసన భర్త మహాశయులకు విజ్ఞప్తి సినిమా చేసింది అషికా. ఈ సినిమా నుంచి తాజాగా వామ్మో..వాయ్యో అనే లిరిక్స్ తో సాగే ఫోక్ స్టయిల్ సాంగ్ రిలీజైంది. భీమ్స్ కంపోజ్ చేసిన ఈ పాట ఇనిస్టెంట్ హిట్టయింది.
పాట మ్యూజిక్, లిరిక్స్ ఎంత బాగున్నాయో, ఆ పాటకు శేఖర్ మాస్టర్ కంపోజ్ చేసిన డాన్స్ మూమెంట్స్ కూడా అంతే బాగున్నాయి. ఇలా అన్ని కలగలసి పాటను టాప్ చార్టులో నిలిపాయి. దీంతో అషికా ఆనందానికి అవధుల్లేకుండా పోయింది.
తెలుగులో తను చేసిన తొలి మాస్ సాంగ్ కు ఇంత రెస్పాన్స్ రావడంతో ఉబ్బితబ్బిబ్బయిన అషికా, తన సంతోషాన్ని సోషల్ మీడియాలో పంచుకుంది. ఆ పాట కోసం ప్రాక్టీస్ చేసిన వీడియోల్ని కూడా షేర్ చేసింది. అంతేకాదు, ఆ పాట షూటింగ్ టైమ్ లో తమ సెట్స్ ను చిరంజీవి విజిట్ చేశారంటూ, ఆ ఫొటో కూడా షేర్ చేసింది.
ఈ సాంగ్ తో సినిమాకు మంచి బజ్ వచ్చింది. దీంతో ప్రచారంలో కూడా ఇదే పాటను ఎక్కువగా వాడుకుంటోంది యూనిట్. సంక్రాంతి బరిలో జనవరి 13వ తేదీన ఈ సినిమా రిలీజ్ అవుతుంది. రవితేజ హీరో.

# మళ్లీ చర్చకొచ్చిన 9 ఏళ్ల నాటి సినిమా

కొన్ని సినిమాలంతే. ఏ ముహూర్తాన మొదలవుతాయో కానీ ఒక పట్టాన థియేటర్లలోకి రావు. అలా ఆగిపోయిన చిత్రాలు చాలానే ఉన్నాయి. పెద్ద పెద్ద హీరోలు నటించిన సినిమాలు కూడా అందులో ఉన్నాయి. హీరో విక్రమ్ నటించిన ధృవనక్షత్రం (తమిళ్ లో ధృవ నట్చత్తిరం) సినిమా కూడా అలానే కాలగర్భంలో కలిసిపోయిందని చాలామంది అనుకున్నారు.
కానీ దర్శక-నిర్మాత గౌతమ్ మీనన్ మాత్రం పట్టు వదల్లేదు. ఎలాగైనా ఆ సినిమాను రిలీజ్ చేయాలనే దృఢ సంకల్పంతో ఉన్నాడు. ఆ సినిమా ఆర్థిక లావాదేవీల్ని క్లియర్ చేసేందుకు, ఒక దశలో దర్శకత్వం పక్కనపెట్టి నటుడిగా కూడా మారాడు ఈ డైరక్టర్.
అలా ఏళ్లుగా ప్రయత్నిస్తూ, ఎప్పటికప్పుడు విఫలమౌతూనే ఉన్నాడు. అయితే ఈ ఏడాది మాత్రం కచ్చితంగా సినిమా వస్తుందని చెబుతున్నాడు. ఈ సినిమా చుట్టూ ఉన్న ఆర్థిక సమస్యలన్నింటినీ క్లియర్ చేశాడట గౌతమ్ మీనన్. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఫైనాన్షియల్ సెటిల్ మెంట్స్ అన్నీ దాదాపు సెటిల్ అయిపోయాయని, త్వరలోనే సినిమా రిలీజ్ అవుతుందని ప్రకటించాడు.
విక్రమ్ హీరోగా నటించిన ఈ సినిమా షూటింగ్ ను 2017లో ప్రారంభించారు. అప్పట్నుంచి ఎన్నో అడ్డంకులు. చివరికి నిర్మాణ సంస్థలు కూడా మారిపోయాయి. ఒక దశలో లీగల్ ఇష్యూలు కూడా ఎదుర్కోవాల్సి వచ్చింది ఈ సినిమా.
విక్రమ్ సరసన రీతూ వర్మ హీరోయిన్ గా నటించిన ఈ సినిమా స్పై థ్రిల్లర్ కాన్సెప్ట్ తో తెరకెక్కింది. దాదాపు 9 ఏళ్ల కిందటి ఈ సినిమా, ఇప్పటితరాన్ని ఏ మేరకు ఆకట్టుకుంటుందో చూడాలి. వచ్చే నెలలో సినిమా రిలీజ్ అంటున్నారు.



# మణిపాత్రునికి ఘన సన్మానం

నవతరం-శ్రీకాకుళం



గుంటూరులో క్యాలిగ్రఫీ నిపుణులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, గణిత ఉపాధ్యాయులు ఉప్పాల రామ్మోహనరావు కళాకారుడు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అయిన మణిపాత్రుని నాగేశ్వరరావు గారికి గుంటూరు రైల్వే స్టేషన్ లో సాగనంపి ఘనంగా సన్మానించారు. గుంటూరు స్పెషల్ స్వీట్ బాక్స్, జ్ఞాపిక ఇచ్చి గౌరవించారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరావు గారితో పాటు కవులు ఇద్దిపాపయ్య మాస్టర్, పి దుర్గాప్రసాద్ మాస్టర్లు పాల్గొన్నారు. నా మిత్రుడు రామ్మోహ[న్రా]వు సన్మానం చేసి ఇచ్చిన గౌరవం మరువ లేనిదని, తనకు ఇది 985 వ సన్మానమని అన్నారు.

## టెక్కలి వాసికి ప్రపంచ తెలుగు మహాసభ పురస్కారం

నవతరం టెక్కలి



గ్రహీత దూషి భరత్ కుమార్

ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో ప్రముఖ గజల్ కళాకారుడు గజల్ శ్రీనివాస్ అధ్యక్షతన అమరావతి-గుంటూరులో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చే ప్రతిష్టాత్మకంగా ఈనెల జనవరి 3, 4 ,5వ తేదీలలో నిర్వహించబడిన మూడవ ప్రపంచ తెలుగు మహాసభలో టెక్కలికి చెందిన దూసి భరత్ కుమార్ కు ప్రపంచ తెలుగు సభ పురస్కారం లభించింది. ఈ సందర్భంగా ఆయన తెలుగు వైభవం గూర్చి మా తెలుగు తల్లి శీర్షిక న వ్రాసిన కవిత ను చదివి పలువురి ప్రశంసలు అందుకున్నారు. అనంతరం నిర్వాహకులచే ధ్రువపత్రం, శాలువా, ప్రపంచ తెలుగు మహాసభల మెడల్ తో పురస్కారాన్ని అందుకున్నారు.

ఈ పురస్కారం లభించడం పట్ల టెక్కలి శ్రీ ప్రజా చైతన్య కళా సమితి ప్రతినిధులు చిలుకు కృష్ణారావు, డి.ఎ.స్టాలిన్, యు గణపతి రావు, మూల తాతయ్య, బమ్మిడి కృష్ణారావు, ఎం పద్మనాభరావు, ఆర్. రమేష్ కుమార్, ఆర్.వి. రమణమూర్తి, వాడాడ శ్రీనివాస్, ఏ చిట్టన్న, గౌడు మోహనరావు, పూర్ణిమ మరియు సాహిత్య సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు జి వి రెడ్డి మాస్టారు, బొడ్డ అయ్యబాబు, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజలు స్వచ్ఛత పాటిస్తూ

# ఆదర్శంగా ఉండాలి

నవతరం-పొందూరు



పొందూరు మండలం కనిమెట్ట పంచాయతీ రామదాసుపురంలో ఆదివారం చెత్త సేకరణ బండిని కార్యదర్శి పొన్నాడ నర్సు నాయుడు ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి కార్మికులు చెత్తను సేకరించారు. ఇటీవల గ్రామంలో కాలువలు పూడికలు తీత, రోడ్డు శుభ్రత, కొత్త వీధి లైట్లు వేయడం, తాగునీరు, తదితర పనులను కార్యదర్శి చేపట్టారు. పంచాయతీని ప్రజలు స్వచ్ఛత పాటిస్తూ ఆదర్శంగా ఉండాలని చూసించారు. సచివాలయ ఇబ్బంది పనితీరులో ఎటువంటి ఇబ్బందులు వున్న తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. గ్రామంలో సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిస్కారం చూపించే దిశగా విధంగా చర్యలు తీసుకుంటానని ప్రజలకు తెలిపారు. గత కొద్దికాలంగా కార్యదర్శి నర్సునాయుడు చేస్తున్న పనులకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కూన అన్నంనాయుడు, భాస్కర్, పాపారావు, రమణ తదితరులు పాల్గున్నారు.

# అరసవల్లి వాసులకు ఎప్పటికీ రుణపడి ఉంటాను

- ఎమ్మెల్యే శంకర్ ఉన్నత స్థానం కల్పించారు
- శ్రీకాకుళం నగర కార్పొరేషన్ మార్కెట్ వెండింగ్ కమిటీ సలహాదారు ఉంగటి రమణ
- అరసవల్లిలో ఘనంగా ఉంగటి రమణ పుట్టినరోజు వేడుకలు









నవతరం-శ్రీకాకుళం

తాను 1985 నుంచి నందమూరి తారక రామారావు అభిమానిగా ఉంటూ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిపాలన మెచ్చి రాజకీయాల్లోకి వచ్చానని, అప్పటి నుంచి అరసవల్లి వాసులకు తనకు అన్ని విధాలా అండగా ఉంటున్నారని వారి రుణం తీర్చుకోలేనిదని శ్రీకాకుళం నగర కార్పొరేషన్ మార్కెట్ వెండింగ్ కమిటీ సలహాదారు ఉంగటి రమణ అన్నారు. నగరంలోని అరసవల్లిలోని ఆయన స్వగృహంలో ఉంగటి రమణ పుట్టినరోజు వేడుకలను ఆయన అభిమానులు, అరసవల్లి గ్రామప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. శ్రీకాకుళం డైనమిక్ యంగ్ ఎమ్మెల్యే గొండు శంకర్ నాయకత్వంలో నగరంలో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా రూ.60 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ముఖ్యంగా గత సంక్రాంతి సమయంలో డే అండ్‌నైట్ నుంచి ఏడురోడ్ల కూడలి వరకు సెంటర్ డివైడింగ్ నిర్మాణం, పెద్దపాడు రోడ్డు విస్తరణ, కృష్ణాపార్కు వద్ద కల్వర్టు నిర్మాణం, అరసవల్లి రథసప్తమిని రాష్ట్ర పండుగగా గుర్తింపును తేవడంతో పాటు శ్రీకాకుళం నగర కార్పొరేషన్ పరిధిలో ఇప్పటి వరకు సుమారు రూ. 12 కోట్ల పనులు చేయించిన ఘనత ఎమ్మెల్యే శంకర్‌కే దక్కుతుందన్నారు. నగరంలోని కంపోస్టు కాలనీలో ఇటీవల ప్రజలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపిన గొప్ప మానవతావాది శంకరన్న అని తెలిపారు. ఆయన నాయకత్వంలో పనిచేయడం తనకు గర్వకారణంగా ఉందని రమణ తెలిపారు. పుట్టినరోజు వేడుకలు కన్నా నగరంలో జరుగుతున్న అభివృద్ధి చూస్తేనే తనకు మరింత ఆనందంగా ఉందన్నారు. త్వరలోనే అరసవల్లి అసిరితల్లి ఆలయం వద్ద ఓ వేదికను నిర్మించనున్నామని, అరసవల్లిలో రూ.18 లక్షలతో సీసీ రోడ్లు, రూ. 38 లక్షలతో పంపు హౌస్ కాలనీలో రోడ్లు, కాలువలు నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ వేడుకల్లో శ్రీకాకుళం నగర టీడీపీ అధ్యక్షులు పాండ్రంకి శంకర్, పాలవలస రాము, రాకేష్, పొన్నాడ రాంబాబు, ఆదిత్యతో పాటు అరసవల్లి గ్రామ మహిళలు పాల్గొని రమణకు దుశ్శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఐతం కళాశాలలో

# పుస్తకావిష్కరణ

### డైరెక్టర్ ప్రో వివి నాగేశ్వరరావు




నవతరం టెక్కలి

స్థానిక ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల (ఐతం) టెక్కలిలో, బేసిక్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగానికి చెందిన గణిత శాస్త్ర అధ్యాపకులు డా. అరుణ్ కుమార్, పి. ఈశ్వర్ సత్యనారాయణ, సీతారాం మరియు ఐ. సుధాకర్ రావు సంయుక్తంగా రచించిన మ్యాథమెటికల్ మోడలింగ్ ఫర్ లైఫ్ సైన్సెస్ అనే పుస్తకాన్ని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరావు ఘనంగా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ, మానవుని నిత్యజీవితంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఆరోగ్య సంరక్షణ, ముందస్తు జాగ్రత్తలు, వివిధ ఆరోగ్య సమస్యలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో గణిత నమూనాల ద్వారా విశ్లేషించే విధానం వంటి అంశాలను ఈ పుస్తకం సుస్పష్టంగా వివరిస్తుందన్నారు. నేటి సమాజంలో పెరుగుతున్న ఆరోగ్య సమస్యలను సమగ్రంగా అర్థం చేసుకొని, నివారణకు మార్గదర్శకాలు సూచించే సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఇలాంటి గ్రంథలు విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులకు ఎంతో ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారు. ఈ విలువైన గ్రంథన్ని రచించిన అధ్యాపకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమం లో డైరెక్టర్ తో పాటు ప్రిన్సిపాల్ డా ఎ ఎస్ శ్రీనివాసరావు, ఆ విభాగం హెచ్ ఓ డి లు డా రత్నమణి, డా రమణయ్య, సహచర అధ్యాపకు లు రచించిన బృందానికి అభినందించారు.

## గురుకుల పాఠశాలల్లో ఆహార కమిషన్ సభ్యుడు కాంతారావు ఆకస్మిక తనిఖీ

# మెనూ పాటించకపోతే చర్యలు తప్పవు

నవతరం-శ్రీకాకుళం



ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించని పక్షంలో సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు కాంతారావు హెచ్చరించారు. మంగళవారం సాయంత్రం ఆయన పెద్దపాడులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాలను, ఎచ్చర్ల లోని గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నేరుగా ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెద్దపాడు గురుకులంలో 548 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ, గత కొన్ని ఏళ్లుగా తాగునీటి సమస్య వేధిస్తోందని విద్యార్థులు ఆయన దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన కాంతారావు, బోధన, బోధనేతర సిబ్బందితో మాట్లాడి సమస్య తీవ్రతను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటశాలను పరిశీలించి, ఆహార పదార్థాలపై విధిగా మూతలు ఉండాలని, పరిశు భ్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని వంట సిబ్బందికి సూచించారు. గోదాములోని నిల్వలను, స్టాక్ రిజిస్టర్‌ను స్వయంగా వెరిఫికేషన్ చేశారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ.. ‹నేను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నాను. మీరు నాకంటే ఉన్నత స్థానాలకు చేరుకోవాలి. భోజన విషయంలో ఏ చిన్న ఇబ్బంది ఉన్నా నేరుగా నాకు ఫిర్యాదు చేయవచ్చు› అని చెబుతూ తన వ్యక్తిగత నంబర్‌ను విద్యార్థులకు అందజేశారు. ఎచ్చర్ల గురుకుల పాఠశాల తనిఖీలో మెనూ అమలులో వ్యత్యాసాలు ఉన్నట్లు కాంతారావు గుర్తించారు. ప్రభుత్వం నిర్ణయించిన చార్ట్ ప్రకారం కాకుండా తక్కువ పరిమాణంలో ఆహారం అందిస్తున్నట్లు గుర్తించి అధికారులను ప్రశ్నించారు. రుచికరమైన భోజనాన్ని అందించడంలో ఎటువంటి అలసత్వం వహించకూడదని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో పాఠశాల ప్రిన్సిపాల్స్, వార్డెన్లు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.

Printed by **SIRIGIRI VARADARAJU**, and published by **SIRIGIRI VARADARAJU**, on behalf of **SIRIGIRI VARADARAJU**, and printed at : Kranthi Publications, D.No.2-504/1, **Aditya Nagar** Colony, **Arasavilli,** Srikakulam,Srikakulam dist. ANDHRA PRADESH STATE - 532 401, **Published at :** Kranthi Publications, D.No.2-504/1, Srikakulam dist. ANDHRA PRADESH STATE - 532 401, Editor : **SIRIGIRI VARADARAJU**, Email: navataramraju@gmail.com, **Cell : 9959007255, 8340844777**